4

# పడద్రోయబడినను కొట్టి పంపివేయబడ్డవారం కాము

## 2 కొరింథీయులకు 4:7-15

"... అయినను ఆ బలాధిక్యము మా మూలమైనది
కాక దేవునిదై యుండునట్లు" (4:7).

చాల సంవత్సరాల క్రిందట, నేను నా కుటుంబము లోవెర్ మ్యూజియమ్‌ను సందర్శించి అక్కడ ఉన్న ప్రపంచములోకెల్లా అతి గొప్ప కళాసంపదను ప్రశంసించుచు చూచుచుంటిమి. ఒక చిత్రపటము దగ్గర కూడివున్న గుంపు దగ్గరకు వచ్చితిమి. ఒక అద్దము పెట్టలో ఉంచియున్న చిత్రాన్ని చూచుటకు సమీపించితిమి. ఆ చిత్రం ప్రఖ్యాతికాంచిన మోనాలిసా అని కనుకొంటిమి. ఆ గొప్ప భవనములో ఉంచబడిన అనేక చిత్రాలకంటె అది అమూల్యమైనది. ఆ పటము దొంగల బారినుండి, విధ్వంసకులనుండి, ప్రశంసకుల తాకిడినుండి భద్రం చేయబడింది. సాటిలేని ఈ కళాకృతిని భద్రపరచుటకు గాజు పెట్టె సరియైనదిగా ఉంది.

కళాసంపదను భద్రం చేయుటకు మ్యూజియంవారు తీసుకొన్న ముందు జాగ్రత్తలను తరచుగా గమనించాను. రాజైన టవుట్ భద్రపరచిన కళాకృతులను చూస్తున్న ప్రజలు ఆ రాజు ఆ నిధిని అద్దాల పెట్టెలలో జాగ్రత్త చేయుటకు పడిన ప్రయాసను గుర్తించారు. మూడువేల సంవత్సరముల పూర్వంనాటి కళానిధిని కొందరి అవివేక చర్యలవలన భంగము చేయుటకు ఏ బాధ్యతగల వ్యక్తియు ఒప్పుకోడు. ప్రతి మ్యూజియమునందు, కళాకృతులను గాజు పెట్టెలో భద్రము చేయనియెడల, వాటిని తాకినప్పుడు శబ్దం చేయునట్టు విద్యుత్కణ సంబంధిత భద్రతా యంత్రములను ఉపయోగించెడివారు. అన్ని విధముల నిధులను, గృహములోనైనా, మ్యూజియంలోనైన, విలువైన వస్తువులను వినాశనమునుండి కాపాడుటకు ప్రత్యేకమైన చర్యలను తీసికొనుట అవసరం. లేకున్నచో అమూల్యమైన ఆ సంపద నష్టమగుట కళ్ళార చూచుట మిక్కిలి శోచనీయమైన విషయం.

ఈ వాస్తవం 2 కొరింథీయులకు 4:7లోని విభ్రాంతి కలిగించు పౌలు యొక్క పదాలు సూచిస్తున్నాయి: "మంటి ఘటములలో ఈ ఐశ్వర్యము మాకు కలదు." పౌలు దినాలలో మంటి కుండలు, తక్కువ వెలగల మంటి పాత్రలు ఉండేవి. కొరింథీలాంటి పట్టణముల తవ్వకాలలో పురావస్తు శాస్త్రజ్ఞులు వేలకొలది మంటి పాత్రలను మరియు కుండలను కనుగొన్నారు. ఇలాంటి "నష్టంలేని జీవరహిత" వస్తువులు ధరతక్కువైనందున మరియు విస్తారంగా ఉన్నందున విడిచిపెట్టడం జరుగుతుంది. లెక్కలేనన్ని మట్టి కుండల, పాత్రల ముక్కలు అవి సున్నితమైనవని రుజువు చేస్తున్నాయి. ఆహారము నిలువచేయు వస్తువులుగా

అవి ఉపయోగపడుతాయి. ఆలాంటి వాటిలో నిధిని ఉంచుటకు ఎవరూ తలచరు. ప్రకృతి దాడినుండి మరియు మానవుల పేరాశనుండి కాపాడగలవాటిలో నిధిని నిలువ చేస్తారు. కావున, "మంటి ఘటములలో ఈ ఐశ్వర్యము మాకు కలదు" అని పౌలు అన్నప్పుడు, అతడు ఒక అసాధారణమైన దృశ్యాన్ని వివరిస్తున్నాడు.

## ఐశ్వర్యం

సువార్త పరిచర్య "మేము కలిగియున్న" ఐశ్వర్యం. వాక్యము యొక్క సందర్భాన్ని బట్టి, "... దేవుడే తన మహిమను గూర్చిన జ్ఞానమును యేసు క్రీస్తునందు వెల్లడి పరచుటకు మా హృదయములలో ప్రకాశించెను" (4:6) అని పౌలు మన హృదయములో ప్రకాశించిన వెలుగును గురించి మాట్లాడెను. యేసు క్రీస్తు ప్రభువని ప్రకటించుటయే ఆ "వెలుగై" ఉంది (4:5). పౌలు "మనకు కలిగిన" ఐశ్వర్యమును గురించి మాట్లాడినప్పుడు మనకు యివ్వబడిన ఐశ్వర్యమును గూర్చిన వాస్తవాన్ని నొక్కి చెప్పుతున్నాడు. క్రైస్తవులు "కలిగియున్న" ఆశీర్వాదములను గూర్చి పౌలు పలు సార్లు మాట్లాడాడు (3:4, 12; 4:1). వీటిని గురించి చెప్పు ప్రతి సందర్భములో, ఈ ఆశీర్వాదములు మనకు బహుమానముగా అనుగ్రహించబడెనని చెప్పుచున్నాడు. అతడు 4:1లో యిలా అన్నాడు, "కాబట్టి ఈ పరిచర్య పొందినందున కరుణింపబడినవారమై ..." ఆలాగే. దేవుని ఐశ్వర్యం మన చేతికి ఇవ్వబడినందున అది మనదైయుంది.

బైబిల్లో సువార్త శుభసందేశమునకు "ఐశ్వర్యము" అనే ప్రియమైన పోలికను వాడారు. క్రీస్తు ప్రభువు ఒకసారి, "పరలోక రాజ్యము, పొలములో దాచబడిన ధనమును పోలియున్నది" (మత్తయి 13:44) అని అన్నారు. "అమూల్యమై ఒక ముత్యమునకు" పరలోక రాజ్యమును పోల్చి జంట ఉపమానమును అతడు చెప్పాడు (మత్తయి 13:46). "బుద్ధి జ్ఞానముల సర్వసంపదలు క్రీస్తునందు గుప్తములైయున్నవని" (కొలస్సయులకు 2:3) పౌలు వ్రాశాడు. సువార్తను గూర్చిన ఈ ఉపమానం ప్రముఖమైన వాస్తవమును తెలియచేయుచున్నందున ఈ పోలికను సర్వసాధారణముగా ఉపయోగించాడు: సువార్తను గురించి యెవ్వరును తేలి-కగా ఆలోచింపకుండునట్లు సువార్త అమూల్యమైనదైయుంది. సువార్తను ఐశ్వర్యముతో పోల్చుట ఆకస్మికంగా సంభవించలేదు మరియు అది చౌకగా లభించే వస్తువు కాదు. ఈ ఉపమానములో అమూల్యమైన ముత్యములను మరియు దాచబడిన ధనమును కొనుటకు తనకు కలిగినదంతటిని అమ్మివేశాడు. ఈ ఉపమానం సువార్త యొక్క అనంత విలువను సూచిస్తుంది. మనము దానిని కనుగొన్నప్పుడు, మనకు కలిగినదానంతటిని దాచబడిన ఆ ధనము కొరకు త్యాగము చేయుటకు ఇష్టపడతాం.

గ్రీకుల, ఏథెన్సులోని జాతీయ మ్యూజియంలో, క్రీ.శ. యిరువదియైదవ శతాబ్దిలో ముఖ్యమైన బంగారు నిధి, టార్జన్ యుద్ధాలను గూర్చి వివరించిన పూర్వ కథను కనుగొంటాం. 19వ శతాబ్దపు అంతములో Heinrich Schliemann ఆ నిధులను త్రవ్వి ఆలాంటి పూర్వ చారిత్రాత్మిక యుగమును గూర్చిన వివరణ ఏమియూ లేదని తరచుగా చెప్పాడు. తాను కనుగొన్న నిధిని గూర్చి అతనికి అవగాహన కొద్దిగానే ఉన్నా, అది అతని జీవిత అభిలాషయైయుంది. అతనికి గ్రీకుల నిధిని గురించిన కల ప్రేరణ కలిగించినట్టుగా మరేదీ కలిగించనందున అతడు పురావస్తు తవ్వకాలకు అపారమైన బాగ్యాన్ని ఖర్చు చేసాడు.

మనదగ్గర దాచిన ధనముందని యేసు ఎరిగియున్నాడు. మనము దొంగలు దొంగిలించు,

చిమ్మటయు, తుప్పును తినివేయు భూమిమీద ధనమును కూర్చుకొందుము లేక చిమ్మటయు తుప్పైనను తినివేయని, దొంగలు కన్నమువేసి దొంగలించని పరలోక ధనమును కూర్చుకొందుము. "మీ ధనమెక్కడనుండునో అక్కడనే మీ హృదయము ఉండునని" ఆయన అన్నాడు (మత్తయి 6:21). క్రీస్తునందు మనము కలిగియున్న ఈ పరిచర్యను బట్టి "ఈ ఐశ్వర్యమును" నిశ్చయముగా మనము కలిగియున్నామని పౌలు అంటున్నాడు.

తన చేతికి ఈ ఐశ్వర్యం అనుగ్రహించబడియున్నదని గ్రహించుట క్రైస్తవుని చిహ్నమైయుంది. సువార్త పరిచర్యనుండి మనం తక్కువగా ఎదురు చూస్తాం కాబట్టి మన పరిచర్యలను గురించి తీవ్రంగా ఆలోచింపకుండునట్టు శోధింపబడుతాం. అనేక పనులవలన మరియు వాటిని తక్కువగా అంచనా వేయటంవలన మన పరిచర్యలు విసుగు పుట్టించే పనులుగా ఉంటాయి. కొన్ని స్థానిక సంఘాలలో ముఖ్య పనులైన – ఆసుపత్రిని దర్శించుట, అభాగ్యులను దర్శించుట, సందర్శించు బృందముతో కలిసి పనిచేయుట – వంటివి త్వరలోనే అంతమౌతాయి. ప్రారంభించిన తరువాత తరచుగా ఉత్సాహం క్షీణించి పోతుంది.

ఈ కార్యక్రమాలలో మనకు ఐశ్వర్యం ఉంది అనే విషయాన్ని జ్ఞాపకం చేయుట కొదువగా ఉంది. మన పరిచర్యలో మన ఐశ్వర్యం ఉన్నయెడల, ఒక ముఖ్యమైన పరిచర్యకు మనలను మనం అప్పగించుకొన్న దానినుండి మనలను ఏదియూ అపహరించకుండునట్లు నిశ్చయించుకొంటాం. ప్రఖ్యాతి గాంచిన స్కాటిష్ సువార్తికుడైన James S. Stewart ఒక సరియైన ప్రశ్నను అడిగాడు: నేడు సువార్త పనికి సంఘమునకు అత్యవసరమైనదేది? దానికి యిలా జవాబిచ్చాడు,

> అధిక ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, యిప్పటికి చాలిన పద్ధతులని చెప్పడంలో సందేహం లేదు, సంఘ జీవితము యొక్క సమకాలిక నిర్మాణక్రమం అధిక నూతన యంత్రాంగమైయుంది. అయితే, ప్రాథమికంగా ఖచ్చితమైన అవసరం యిది: మనం కలిగియున్న ధన నిధి విషయమైన గాఢమైన భావన, దైవికమైనదానికి దూరంగా జీవించడం, పునరుత్థానుడైన ప్రభువు యెడల మనము ఎల్లప్పుడు కనపరచు విశ్వాసమునకు సర్వశ్రేష్ఠమైన వనరులు.[1]

ఇటీవల, ఒక స్త్రీ సంఘ కార్యకలాపాలలో తన భర్త పాల్గొను విషయమై వ్యాఖ్యానించడాన్ని నేను విన్నాను. ఆమె అతని పాల్గొనుటను గురించి వివరిస్తూ, అతడు క్రైస్తవ వాతావరణంలో పెరగలేదనే సంగతిని తెలిపింది. అతడు పెద్దవాడైన తరువాతనే సువార్తను, స్థానిక క్రైస్తవ సంఘాన్ని కనుగొన్నాడని ఆమె చెప్పింది. అతడు క్రైస్తవ జీవితాన్ని తేలికగా ఆగ్రహించలేదు. పౌలు భాషలో చెప్పాలంటే, అతడొక నిధిని కనుగొన్నాడు. సంఘంలోని అనేక సమస్యలను మనం ఎదుర్కొనడంలో మనకు ఆ సమస్యలన్నీ సాధారణమై పోతాయి. ఆ నిధితో చాలా కాలం జీవించినవారు దాని విలువను మరచిపోతారు. క్రొత్తగా దానిని కనుగొనిన వారు తరుచుగా తమ జీవితంలో దాని విలువను తెలుసుకుంటారు.

## ఈ మంటి ఘటాలలో

ఈ మంటి ఘటాలలో ఐశ్వర్యాన్ని కలిగియున్నవాడు, బలహీనతగల, అపరిపూర్ణుడైన మరియు సున్నితమైన క్రైస్తవ సేవకుడు. దేవుడు తన ఐశ్వర్యాన్ని ఒక రక్షిత స్థలములో లేక దృఢమైన మరియు అధిక సురక్షితమైన గాజు పెట్టెలో ఉంచలేదు. దేవుని ఐశ్వర్యం

సున్నితమైన మంటి కుండలలో ఉంచాడు.

మన బలహీనతలను జ్ఞాపకంచేస్తూ సున్నితమైన మన జీవితాల్ని వివరించుటకు బైబిల్లో ఉపయోగించిన మంటి ఘటముల పోలిక సరిపోయినదిగా ఉంది. కీర్తనల రచయిత "నేను ఓటి కుండవంటి వాడనైతిని" (కీర్తనలు 31:12) అని అన్నాడు. ఒక మనిషిని గూర్చి యిర్మీయా, "హేయమైన ఓటి కుండవంటివాడా? పనికిమాలిన ఘటమా?" (యిర్మీయా 22:28) అని వివరించాడు. మన జీవితాలు సున్నితమైన మంటి ఘటములాంటివైనా, ఈ సున్నితమైన కుండను నేర్పరియైన దేవుడు ఉపయోగార్థమైన కుండగా తయారుచేయగలడనే విషయాన్ని ప్రవక్త మనకు జ్ఞాపకం చేస్తున్నాడు. దేవుడు జిగటమన్నును తన ఉద్దేశం కొరకు రూపొందించగలడు (యిర్మీయా 18:1–11; పోల్చు యెషయా 29:16; 45:9). జిగటమన్ను బలహీనమైనది కనుక కుమ్మరి చిత్తమును నిరాకరించలేదు (పోల్చు రోమీయులకు 9:19, 20), ఏలయనగా దేవుడు పనికిరాని మట్టిని తీసుకొని తనకు సాధనంగా ఉపయోగించుకోగలడు.

"మంటి ఘటములలో ఈ ఐశ్వర్యము మాకు కలదు" అనే పౌలు చేసిన ప్రతిపాదన విశదమైనది గనుక వాక్యము యొక్క మూల సందర్భ భావాన్ని మనం మరచిపోతాం. పౌలు విమర్శవలన బాధింపబడని యెడల ఈ వ్యాఖ్యానాన్ని చేసియుండేవాడు కాడు. అతడు విశ్వసనీయతగల పరిచారకుడైయుండుటకు బలహీనుడనే ప్రామాణికమైన ఆధారాలను బట్టి అతని విరోధులు ప్రశ్నించారు. అతడు ఒలంపిక్ ఆటల పోటిలో పాల్గొనువానివలే, "అతని పత్రికలు ఘనమైనవియు బలీయమైనవియునై యున్నవి గాని అతడు శరీర రూపమునకు బలహీనుడు, అతని ప్రసంగము కొరగానిదని" (10:10) బహుశ వారు చెప్పుకొనుచున్నారు. ఆడంబరంగల కొరింథీయులు నాయకునిలో ఎదురు చూసినవేవియు దేవుని వాక్యమును చాటుతున్న పౌలులో కనిపించినట్టు లేదు. ఒక బలమైన మరియు పరిశుభ్రమైన పాత్రలో దేవుడు తన ఐశ్వర్యమునుంచక సున్నితమైన మంటి ఘటాలలో ఉద్దేశపూర్వకముగా ఉంచడానికి దేవుడు తీర్మానించాడని పౌలు యొక్క ప్రత్యుత్తరం జ్ఞాపకం చేస్తుంది.

దేవుడు మానవ ప్రమాణాలకు అనుకూలంగా ఉండడు అనే విషయాన్ని కొరింథీయులకు ఒప్పింపచేయటానికి చేసిన తన ప్రయత్నంలో పౌలు యిలాంటి మరొక వాదనని 1 కొరింథీయులకు వ్రాసిన పత్రికలో చేసాడు. బలహీనతకు అవమానమునకు సంకేతంగా ఉన్న సిలువద్వారా దేవుడు తన్నుతాను తెలియపరచుకొనుటకు ఉద్దేశించాడు. తరువాత "సహోదరులారా, మిమ్మును పిలిచిన పిలుపును చూడుడి, మీలో శరీర రీతిని జ్ఞానులైనను, ఘనులైనను, గొప్ప వంశమువారైనను" (1 కొరింథీయులకు 1:26) పిలువబడలేదనే విషయాన్ని పౌలు చేర్చాడు. సంఘమంతయు "మంటి ఘటాలతో" కూడియుంది – సొంత శక్తిలేనివారు. దేవుని పనిచేయుటకు ఆయనకు జ్ఞానులు, శక్తిమంతులు, మరియు ఘనులు అవసరం లేదు.

దేవుని ఐశ్వర్యం "మంటి ఘటాలలో" ఉంచబడియున్నదనే విషయాన్ని మనం మరచిపోయిన యెడల మనము సంఘమునకు అపాయకరమైన సమస్యను కలుగజేస్తున్నాం. మన సంస్కృతిలో, అనేక రకాల తారల పేరుప్రతిష్ఠలను ప్రచూరిస్తున్న దినాలలో మన ముఖ్యమైన పనులకు "సూపర్ స్టార్‌లు" అవసరమని మనం సంతృప్తి కలిగియుంటాం. యిటీవల కాలంలో ఒక సువార్త ప్రచార ఉద్యమంలో ఒక ప్రత్యేకమైన కార్యక్రమంలో ఆకర్షణీయమైన తారలను చూపిస్తూ విశ్వాసాన్ని సిఫారసు చేసారు. ఇలాంటి తలంపు ఒక

అసాధారణమైన తలాంతులు గలవారిని చూపించుటవలన విశ్వాసము యొక్క ప్రమాణికతను చూప ప్రయత్నించారని తెలుపుతుంది.

దేవుడు మంటి ఘటాలలో తన ఐశ్వర్యాన్ని ఉంచుటకు కోరుకున్న సంగతిని మనం మరచినయెడల మనలను నడిపించువారి పట్ల ఓర్పును కోల్పోతాం. మనము పెద్దల "అసమర్థతను" లేక సువార్తికుల ప్రసంగములోని సహజత్వాన్ని త్వరలో గుర్తించి విశేషమైన టీవి కార్యక్రమాలలోవలె ప్రతి ఆరాధన ఉండుటవలన సంఘము యొక్క భవిషత్తును అభివృద్ధిపరచుకొనవచ్చుననే తీర్మానానికి వస్తుంటాం. ప్రసిద్ధ "తారలకు" ఉన్న లక్షణాలను కలిగియున్నవారు సంఘములో ఉన్నయెడల సంఘం ఆరోగ్యవంతంగా ఉంటుందని భావిస్తం.

ఒక సందర్భంలో, సువార్తికుడు "సగటు" వ్యక్తి అని, సంఘములోని అనేక సభ్యులు ఫిర్యాదు చేస్తూ అతడు సంఘముయొక్క వైఫల్యానికి కారకుడు గనుక సువార్త పనిని మానుకొనవలెనని కోరారు. ఒక తెలివిగల సభ్యుడు యిలా జవాబిచ్చాడు, "అవును, అయితే, మనము 'సగటు' స్థానిక సంఘమై యున్నాము." అనేక సంఘాలు ఆలాంటివే. సమర్థత సామూహిక సంస్థల స్థాయిలాంటిది కాదు. కార్యక్రమాల నిర్వాహణలో కోరుకొన్నంత కార్యకుశలత లేకపోవచ్చు మరియు పనివారు యితరులతో పోల్చుటకు తగినవారు కాకపోవచ్చు. అయితే, మనము పౌలుయొక్క మాటలను గాఢంగా తీసికొన్నయెడల, సంఘములో పగిలిపోవు పాత్రలు ఉన్నట్టు జ్ఞాపకం చేస్తున్నాయని నేను ఒప్పింపబడ్డాను.

ఈ గుర్తింపు యితరులలో మనము కనుగొనే లోపాలను ఓర్చుకొనుటకు సహాయపడును. తమకు తాము పనికి తీవ్రముగా అప్పగించుకున్నవారు గాఢమైన తప్పిదములను కావించి అందుకు చింతిల్లిన వారని అనుభవం తెలుపుతుంది. మనము చేసుకొన్న తీర్మానాలకు ఫలితములను ఎదురుచూచుటకు తగినంత దూరదృష్టిని తరచుగా కోల్పోయున్నాం. మనము చేయకూడని అవివేక వ్యాఖ్యానాలను చేస్తాం. "మంటి ఘటముల" సమాజములో కొన్ని మానవ వైఫల్యాలు ఉంటాయి. ఈ వాస్తవాన్ని గుర్తించిన సంఘం ఓర్పును అభ్యసిస్తుంది.

మనము "మంటి ఘటముల" సమాజమైనందున తీవ్రమైన నైతిక తప్పిదము చేసినవారి యెడల ఓపిక కలిగియుండవలసిన సమయముంది. ఎప్పుడో గతములో జరిగిన పొరపాటును మరచిపోలేని ఆత్మగలవారు కలరు. ఆ తప్పిదం అతడు ఇక ఏ కార్యక్రమములోనూ పాల్గొనుటకు అనర్హుడని అతని పట్ల ప్రవర్తించుటకు అవకాశం ఉంది. అయితే, ఘోరమైన తప్పిదమును చేసినవానిని దేవుడు "ఏర్పర్చుకొనిన పాత్రగా" ఉపయోగించుకోగలడు అనే విషయాన్ని ఆ ఆత్మ తృణీకరిస్తున్నాడు. అయితే, సంఘమును హింసించిన వానినికూడ దేవుడు ఉపయోగించుకొన్నాడు.

దేవుడు మనలను వాడుకొనుటకు "మంటి ఘటాలుగా" ఏర్పరచుకొనెను అనే వాస్తవం పనికి సంపూర్ణంగా సమర్పించుకొనక మన అసమర్థతను మన వైఫల్యాలను అంగీకరించుమని సూచించుటలేదు. దేవుడు అభాసపాలయ్యే జనులను తన సాధనాలుగా ఏర్పరచుకొన్నాడని భావించడం పౌలు యొక్క సందేశాన్ని వక్రీకరించినట్టవుతుంది. దేవుడు మనయొద్దనుండి తీవ్ర సమర్పణను మరియు మనము అర్పించకలిగిన శ్రేష్ఠమైన దానిని కోరలేదు. విశ్వసనీయతగల పరిచర్యలో విరిగిపోగల పాత్రలను వాడుకోగలడని ఎరుగుట సురక్షితం. అయితే అభివృద్ధిపరచుకొనుటకు ఏ ప్రయాస చేయకుండ మనయొక్క హద్దులను

సంతృప్తిగా అంగీకరించాలనేది అందులో చేర్చబడలేదు. దేవుడు సగటు మనిషిని మరియు నిర్వహించటానికి ప్రత్యేకమైన తలాంతులుగలవారిని కూడ వాడుకోగలడు. మనము ఐశ్వర్యాన్ని కలిగియున్నామనే గుర్తింపు మనలను నిర్లక్ష్యమైనవారునిగాను సంతృప్తిపడువారుగాను చేయదు.

## బలము దేవునిదని చూపించుట

ఒకవేళ "సూపర్ స్టార్‌లు" మాత్రమే దేవునికి సేవలందించగలిగిన యెడల మనము దేవుని బలముయొక్క మూలమును అపార్థం చేసుకొన్నాము. దేవుడు మంటి ఘూటాలలో పని చేయగలిగినయెడల, బహుశ బలము ఆయనదైయుండును. "బలము" (*dynamis*) అనే పదం 1 మరియు 2 కొరింథీయులకు వ్రాసిన పత్రికలలో పలుమార్లు కనిపిస్తుంది. (పోల్చు 1 కొరింథీయులకు 1:18, 24; 2:5; 2 కొరింథీయులకు 12:9; 13:4), ఈ ప్రయోగం బహుశ అసాధారణమైన కార్యములు చేయుటవలన అతిశయించు ప్రజలకు ప్రతిస్పందనగా ఉపయోగించబడింది. దేవుడు మానవ బలహీనతలో (12:9; 13:4) తన్ను ప్రదర్శింప కోరుకున్నాడు గనుక దేవుని శక్తిని తప్పుగా తలంచరాదని పౌలు తరుచుగా జ్ఞాపకం చేస్తున్నాడు. బలహీనమైన సిలువయందు దేవుని శక్తి అధికంగా ప్రత్యక్షమైయింది.

James S. Stewartగారు Birmingham, Englandలోని D. L. Moody పని గురించి తెలిపాడు. Moodyగారు సువార్త కూటములో ప్రసంగిస్తుండగా ప్రతి రాత్రి విమర్శనాత్మకమైన దృష్టితో సువార్తికుని యొక్క విధానాలను జాగ్రత్తగా పరిశీలిస్తున్న ఒక సందేహవాది పాల్గొన్నాడు, అతడు Moodyగారి దగ్గరకు వచ్చి యిలా అన్నాడు, "మీయొక్క పనిని నేను చూచాను. అది వాస్తవానికి దేవుని పనే అనే నిర్ణయానికి వచ్చాను. ఎందుకంటే, నీ పని ఫలితమునకు వ్యక్తిగతంగా నీకు ఏ సంబంధం లేనందున అలా చెప్పుచున్నాను. కావున అది దేవునిదై యుండాలి!"[2]

మన బలహీనతలను బట్టి కాక మనలను బట్టియే, దేవుడు మనలను ఉపయోగించుకోగలడని పౌలు సూచిస్తున్నాడు. మనం పౌలు యొక్క సందేశాన్ని తీవ్రంగా ఆలోచించినయెడల, లోక ప్రమాణములను అనుసరించిన శక్తి మరియు మన సొంత వనరులను ఆధారం చేసుకొని దేవుని రాజ్యమును కట్టుటకు ఉద్దేశించుటలోని ప్రమాదమును కనుగొనగలం. పౌలు యొక్క విరోధులు తమ సొంత వరములను తరచుగా పట్టుపట్టినందున ఈ తప్పిదమును చేస్తున్నారు. దేవుడు తన మహిమ కొరకు మనలను వాడుకోగలిగిన సృజనాత్మక కుమ్మరివాడని ఒప్పుకొనుట ప్రామాణికతగల పరిచర్యలో చేర్చబడియుంది.

## పడద్రోయబడినను కొట్టి పంపివేయబడ్డవారం కాము (4:8-15)

పద్య రూపములో ఉన్న 4:8, 9 వచనాలలో పౌలు విరిగిపోగల పాత్రయైయున్నాడని స్పష్టంగా తెలియజేసాడు. నాలుగు సమాంతర వాక్య భాగాలు అతని జీవితం ఒక మంటి పాత్రయని వివరించాయి. ప్రతి వాక్యములోని తొలి భాగములో అతని సులువుగా విరిగిపోయే భంగుర జీవితాన్ని వివరించాడు. అతడు "శ్రమపడ్డాడు," "యిరికింపబడ్డాడు," "అపాయములో

ఉన్నాడు," "పడ(ద్రోయబడ్డాడు." ఈ పదాలు తన్ను నలగగొట్టుతున్న శక్తులను ఎదురించలేని శక్తిహీనతగల రక్షించుకోలేని ప్రతివాదిని సూచిస్తున్నాయి. అతడు స్వంత వనరులు లేవని గ్రహించాడు. ఈ వాక్యాలు పౌలు విశ్వసనీయతగల శిష్యుడని "శ్లాఘిస్తున్న" శ్రమలను సూచించిన యితర వాక్యాలవలె ఉన్నాయి (6:4–6; 11:23–29). అతడు తన అసాధారణమైన శక్తిని బట్టి కాక బలహీనతలను బట్టియే ఎరుకైనవాడు.

అగ్నిపరీక్షలాంటి పరిచర్యను "అయితే కాదు" అనే వాక్యముతో ప్రస్తావించిన ప్రతి సందర్భంలో తన శ్రమలను పౌలు చెప్పనుద్దేశించలేదు. అంటే, అతడు నిస్సహాయకుడే గాని ఓడింపబడినవాడు గాడు. అతనికి వనరుల కొరత ఉన్నప్పటికి, అతడు కొట్టబడినవాడు కాడు. అతడు అధిక నిస్సాహాయకుడై యున్నప్పుడు దేవుడు అతనిని ఆదుకొన్న విషయములను జ్ఞాపకం చేసాడు (ఫోల్చు 1:8–11లను చూడు) "శ్రమపడుచున్నను యిరుకింపబడువారము కాము" అనే పౌలు ప్రతిపాదన శ్రమలను ఓర్చుకొనవలెనని తెలుపు వాక్యభాగాలను జ్ఞప్తికి తెస్తుంది (1:4, 8; 2:4; 4:17; 6:4). "శ్రమపడుట" (*thlipsis*) అనే పదం అతడు గట్టిగా నలగగొట్టబడునంతగా "యిరికించబడ్డాడు" లేక "అణచివేయబడ్డాడు" అనే అర్థాన్ని సూచిస్తుంది. NIV సరిగా తర్జుమా చేసింది: "ప్రతి వైపునుండి మేము అణచివేయబడితిమి కాని నశించినవారము కాము." క్రైస్తవ చిహ్నం బాధలేకయుండట కాదు కాని, శ్రమలవలన నశించినవాడు కాదనే వాస్తవం.

పౌలు "ఉపాయం లేనివాడు కాడు," "దిక్కులేనివాడు కాడు," మరియు "నశించినవాడు కాడు." ఒక రూపంలో పౌలు "నిరాశపడినవాడు" (1:8), అయినప్పటికి నిరీక్షణను సంపూర్ణంగా ఒదిలిపెట్టిన భావంతో కాదు. అనేకులు మమ్మును విడిచిపెట్టినను దేవుడు మమ్ములను విడువలేదనే నమ్మకమును యితర బైబిల్ రచయితలతో కలసిపంచుకొంటున్నాడు (2 తిమోతి 4:10, 16). "నిన్ను ఏ మాత్రము విడువను, నిన్ను ఎన్నడును ఎడబాయను" అని దేవుడు అంటున్నాడు (హెబ్రీయులకు 13:5). అనేక మారులు "మంటి పాత్రలవలె" మనం "పడత్రోయబడతాము" అని ఎరుగుదుము. మన పని విషయములో అనేక సార్లు మనము బాధింపబడినవారం. అయితే, మనం "నశించినవారం" కాము. 4:8లోని ఆఖరి వాక్య భాగమును J. B. Phillips యిలా తర్జుమా చేసాడు: "పడద్రోయబడినవారము కాని కొట్టి పంపివేయబడ్డవారం కాము." కావున విశ్వసనీయమైన క్రైస్తవ గుణలక్షణం "అయితే కాదని" దృఢముగా చెప్పగల ఆత్మగలదైయుంది – యిరికింపబడినవారము కాము, ఉపాయము లేనివారము కాము, నశించువారము కాము. ఈ "అయితే కాదు" అనేది దేవుని శక్తి ఆయన మంటి పాత్రలలో పనిచేస్తుంది అనే దృఢ నమ్మకము వలన వెల్లడి అయ్యింది.

నిజమైన క్రీస్తు సేవకుడుగా అతని శ్రమలు "శ్లాఘిస్తున్నాయి" అని పౌలు తరచుగా జ్ఞాపకం చేయడం 2 కొరింథీయులకు వ్రాసిన పత్రికలోని ముఖ్య అంశమై ఉంది (6:4; 11:23–29; 12:8–11). పౌలు యొక్క బలహీనతలు ఆయన "క్రీస్తుయొక్క మరణమును శరీరమందు" (4:10) వహించుకొని పోవుచున్నాడని నిరూపించుతున్నాయి. ఏలయనగా, యేసు కూడ శ్రమపెట్టబడి బడద్రోయబడ్డాడు. ఆయన తన్ను తాను సంరక్షించుకోలేనివాడుగా ఉన్నాడు. యేసు తన విరోధులకు బలహీనుడును అపహసింపబడువాడునై ఉన్నాడు. పౌలు ప్రకారం యేసు, "బలహీనతను బట్టి సిలువవేయబడినవాడు" (13:4). యేసు తన సేవకులవలె "విరిగిపోగల పాత్రగా" ఉన్నాడు. ఆయన భాదననుభవించి మరణించాడు. విశ్వసనీయతగల

క్రైస్తవులు అనుభవించు బాధ మరియు బలహీనతలు క్రీస్తు అనుభవములో పాలుపొంపులు పొందుటయే. యేసు యొక్క శ్రమానుభవములో పౌలు పాలుపొందినట్టు తరచుగా చెప్పుకున్నాడు (ఫిలిప్పీయులకు 3:10; గలతీయులకు 2:20; 6:17).

సేవకుని బలహీనతలోను భంగురతలోను అవమానించునదేది లేదని పౌలు అంటున్నాడు. పౌలు అనేకమైన బలహీనతలలో ఆత్మనూన్యతా భావమును కలిగియుండ వచ్చు. కొందరు అతనితో పోల్చుకొంటే "తారలులా" ఉన్నారు. అయితే, యేసే సులువుగా విరిగిపోవు వానివలె ఉన్నాడని పౌలు జ్ఞాపకం చేస్తున్నాడు. యెరూషలేములోని అనేకుల దృష్టికి యేసు ఒక సాధారణమైనవాడు. అతనిని అపహసించిన సైనికులు అతనిలో ఏ విశేషమైన శక్తిని లేక మహిమను చూడలేదు.

Ivan Turgenev, ఒక రష్యా నవలా రచయిత యేసుయొక్క మానవత్వాన్ని గ్రహించిన ఒక దృష్యాన్ని యిలా వివరించాడు:

> నాయంతట నేనే, ఒక యువకుని, దాదాపుగా ఒక బాలుని విలువలేని చెక్కలతో కట్ట బడిన సంఘములో చూచితిని. అక్కడ నాతోకూడ అనేకులు నిలిచి యుండిరి, అందరివి అందమైన వెంట్రుకలుగల గ్రామ నివాసుల తలలు. వేసవికాలములో గాలి వీసినప్పుడు పరిపక్వముగల గోధుమల కర్ణములవలె వారు అప్పుడప్పుడు ఊగుతు, పడుతు, లేస్తూ ఉన్నారు. అకస్మాత్తుగా వెనుకనుండి ఒక మనిషి వచ్చి నా ప్రక్కన నిలుచుకొన్నాడు. నేను అతని వైపు తిరుగలేదు, అయితే ఆ మనుష్యడు క్రీస్తని భావించాను. నా ఆసక్తి, ఉద్రేకం, భయము నన్ను లోబరచుకొన్నాయి. నేను నా ప్రక్కనున్నవానిని చూచుటకు ప్రయత్నించాను. అది అనేకులులాంటి ముఖమే, మనుష్యులందరి ముఖములాంటిదే. "ఇతడు ఎలాంటి క్రీస్తు?" అని నేను యోచించాను. ఎంతటి సాధారణమైన, సాధారణమైన వ్యక్తి. అది సాధ్యము కాదే.

అతడు క్రీస్తు యొక్క ముఖం మనుష్యులందరిలాంటిదని గ్రహించలేక పోయాడు. దేవుడు మానవుని ద్వారా మాట్లాడెను అనేది నరవతారములోని ఆశ్చర్యకరమైన సంగతియైయుంది – మంటి పాత్ర, రొట్టెలను రాళ్ళగా చేసే, దేవాలయ శిఖరమునుండి దుమికే లేక ప్రజలను తన్ను వెంబడించమని బలవంతం పెట్టే "సూపర్ మ్యాన్" కాదు.

యేసు మహిమను విడిచి "తన్నుతాను రిక్తునిగా" (ఫిలిప్పీయులకు 2:7) చేసికొనిన ఒక సర్వసాధారణమైనవాడుగా ఉండుటకు కోరుకొనెనని మనం అంగీకరించవలసిన అవసరముంది. అప్పుడు దేవునియొక్క శక్తి బలహీనతలయందు నిరూపించినప్పుడు మనం పునరుత్థానము యొక్క మహిమను అంగీకరించుటకు సిద్ధపడగలం. పౌలు సులువుగా విరిగిపోవువాడైనప్పుడు మాత్రమే దేవుని పునరుత్థానపు శక్తిని, ఆయన "జీవమును" (4:11) తన జీవితములో ఉండునని ఎరిగియున్నాడు. క్రీస్తు బలహీనతలలో పాలుపొందువాడు ఆయన శక్తిలో కూడ పాలు పొందునని ఎరిగినవాడు దృఢమైన నమ్మకముతో "అయితే కాదు" అనే పౌలు యొక్క స్థిరమైన మాటను చెప్పగలడు. తరువాత పౌలు చెప్పినట్టు, "నేనెప్పుడు బలహీనుడనో అప్పుడే బలవంతుడను" (12:10).

## ముగింపు

మన శక్తిని ప్రదర్శించుటకు పట్టణములోని పలుకుబడిగల ప్రజలను మన స్నేహితులనుగా

చేసుకొనడము, ప్రసిద్ధిగాంచిన నిపుణతగల పనివారిని కలిగియుండడము, లేక అతి శ్రేష్ఠమైన సదుపాయాలను కలిగియుండడము మన పరిచర్యలలోని దేవుని శక్తిని కనుగొనుటకు యివి ముందుగా కావలసినవి కావని గ్రహించవలెను. మన అధికారం, మనకు స్వాధీనమగుటకు ఉపయోగించు రాజకీయ శక్తి మన క్రైస్తవ జీవితానికి చిహ్నం కాదు. మనలను మనం రిస్కులో పెట్టుకొని మనము మంటి పాత్రలని అంగీకరించుటలో దేవుని శక్తి ఉంది. వాస్తవానికి దేవునియొక్క శక్తి తన విరోధుల చేతిలో తన్ను రక్షించుకోలేని విధంగా చనిపోయిన మానవుని అనుభవంలో విచిత్రంగా వివరించబడింది.

సూచన

[1]James S. Stewart, *The Wind of the Spirit* (Nashville: Abingdon Press, 1975), 19. [2]Ibid, 23.